RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 36 | జనవరి 10, 2026 | వెల : రూ.3-00



3లో.. సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే ఊరుకోం

- మహా జాతర సమీక్షలకు దూరంగా కొండా సురేఖ!
- కానరాని 'కొండా' మార్క్!
- దేవాదాయశాఖ మంత్రి లేకుండా మేడారం కీలక నిర్ణయాలు
- దగ్గరుండి చూసుకుంటున్న మంత్రులు పొంగులేటి, సీతక్క
- వివాదాలు ఇంకా సమసిపోలేదా? పైపైనే అలా కనిపిస్తున్నారా?
- సొంత నియోజకవర్గంలోనూ సురేఖకు చుక్కెదురు!
- ఇటీవలే దుమారం రేపిన 'కొండా' ఎపిసోడ్
- రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ చర్చనీయాంశం




# మంత్రి లేకుండానే..!?

## వివాదం సమసిపోలేదా..?

**వేద న్యూస్, పొలిటికల్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా తీవ్ర చర్చ జరుగుతోంది. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం జాతరకు సంబంధించి శాశ్వత అభివృద్ధి పనులు, ఏర్పాట్లపై జరిగిన అత్యంత కీలక సమీక్ష, సమావేశాలు.. దేవాదాయ శాఖ మంత్రి అయిన కొండా సురేఖ లేకుండానే జరగడం రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క హాజరై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అసలు దేవాదాయశాఖ మంత్రి అయి ఉండి గిరిజన జాతరకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో లేకపోవడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ విషయం ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## లోయలోకి దూసుకెళ్లిన బస్సు

- ఎనిమిది మంది మృతి.. పలువురికి గాయాలు
- హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



**వేద న్యూస్, సిర్మౌర్ ప్రతినిధి:**

హిమాచల్ ప్రదేశ్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన శుక్రవారం మధ్యాహ్నం సిర్మౌర్ జిల్లాలోని రేణుకాజీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రయాణికులతో వెళ్తున్న బస్సు హరిపుర్ధార్ మార్కెట్ సమీపానికి రాగానే ప్రమాదానికి గురైంది. అదుపు తప్పిన బస్సు సుమారు 60 మీటర్ల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సంఘటన స్థలంలోనే ఏడుగురు మృతి చెందగా, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో మిగతా 3వ పేజీలో..

## పంచాయతీ కాదు.. నీళ్లు కావాలి!

- చర్చల ద్వారానే జల వివాదాల పరిష్కారం
- తెలంగాణ శాశ్వత పరిష్కారం కోరుకుంటోంది
- పరస్పర సహకారంతోనే సాధ్యం
- కృష్ణా నదిపై ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించవద్దు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ యూనిట్ ప్రారంభం



**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి:**

నదీ జలాల విషయంలో పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్నదే తెలంగాణ ప్రభుత్వ స్పష్టమైన విధానమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాలకు సంబంధించి పంచాయతీ కావాలా.. నీళ్లు కావాలా.. అని అడిగితే తెలంగాణ రాష్ట్రానికి నీళ్లే కావాలని తాము కోరుకుం టామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ఈ-సిటీలో ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ముఖ్య మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ఎదు మిగతా 3వ పేజీలో..

## ల్యాండ్ స్నాచర్‌లా రేవంత్ సర్కార్



- ఉర్దూ యూనివర్సిటీ భూములపై కాంగ్రెస్ కన్ను
- రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా పాలన సాగించడం దారుణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మాన్యూ విద్యార్థులతో భేటీ
- విద్యాసంస్థల భూముల రక్షణకు బీఆర్ఎస్ అండ

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం సీరియల్ ల్యాండ్ స్నాచర్‌లా వ్యవహరిస్తోందని, విద్యా సంస్థల భూములను తీసుకుని రియల్ ఎస్టేట్ బ్రోకర్ మాదిరిగా పాలన సాగించడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నందినగర్ నివాసంలో కేటీఆర్ మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని విద్యార్థులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. దేశంలో హైదరాబాద్‌కు తలమానికంగా ఉన్న ఏకైక ఉర్దూ సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని విద్యార్థులు ఆరోపించారు. విశిష్టమైన విద్యాసంస్థను రియల్ ఎస్టేట్ అవసరాల కోసం వాడాలని చూస్తోందని, యూనివర్సిటీ భూములను గుంజుకోవడాన్ని ఒక ప్రక్రియలా కొనసాగిస్తోందని విమర్శించారు. గతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన సుమారు 400 మిగతా 3వ పేజీలో..

## ఏసీబీ వలలో ప్రభుత్వ ఉద్యోగులు

- సీఎంఆర్ ధాన్యం కేటాయింపులో రూ.50వేలు డిమాండ్
- వనపర్తి జిల్లాలో ఇద్దరు సివిల్ సప్లై అధికారుల అరెస్ట్
- తుంగతుర్తి పంచాయతీ కార్యదర్శి..





**వేద న్యూస్, వనపర్తి/సూర్యాపేట:**

వనపర్తి జిల్లాలో ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యం కేటాయింపు వ్యవహారంలో లంచం తీసుకుంటూ ఇద్దరు నిందితులు తెలంగాణ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (అకౌంట్స్), జిల్లా ఇన్‌ఛార్జ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుంభ జగన్ మోహన్‌తో పాటు, అతని ప్రైవేట్ డ్రైవర్ లావుడ్యా లక్ష్మణ్ నాయక్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. ఫిర్యాదుదారుడికి వనపర్తి జిల్లాలోని రైస్ మిల్లుకు ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యం కేటాయించేందుకు రూ.50వేలు లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో అనిశా అధికారులు వలపన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ముందుగా అందిన ఫిర్యాదు ఆధారంగా ప్రణాళికాబద్ధంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ సేవల పేరుతో లంచాలు కోరడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. లంచం అడిగే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు భయపడకుండా అనిశాను సంప్రదించాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్: 1064, వాట్సాప్: 9440446106, అలాగే ఫేస్‌బుక్, ఎక్స్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అనిశా భరోసా ఇచ్చింది.

**ఇంటి నంబరు కేటాయింపుకు రూ.6వేలు డిమాండ్**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి బర్పతి కృష్ణ లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడ్డాడు. నూతనంగా నిర్మించిన ఇంటికి నంబరు కేటాయించేందుకు ఫిర్యాదుదారుడి నుంచి రూ.6వేలు లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో అనిశా అధికారులు వలపన్ని కార్యదర్శిని రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు.

## ఆన్‌లైన్‌లో సైబర్ నేర ఎఫ్ఐఆర్

- హైదరాబాద్ పోలీసుల 'సీ-మిత్ర' వినూత్న కార్యక్రమం
- ఇంటి నుంచే ఫిర్యాదు నుంచి ఎఫ్ఐఆర్ వరకు పూర్తి సహాయం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



దేశంలో తొలిసారిగా సైబర్ నేరాల బాధితులు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే విధంగా హైదరాబాద్ సిటీ పోలీస్ 'సీ--మిత్ర' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వర్చువల్ హెల్ప్‌డెస్క్ ద్వారా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు నుంచి ఎఫ్ఐఆర్ నమోదు వరకు పూర్తి సహాయం అందనుంది. డిజిటల్, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలపై ఫిర్యాదు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే 'సీ-మిత్ర' లక్ష్యమని అధికారులు తెలిపారు. బాధితులు ముందుగా జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయడం లేదా మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్
శనివారం జనవరి 10, 2026

# సమాజాన్ని చైతన్య పరచడంలో టీఎస్ జేయూ పాత్ర అభినందనీయం

- ☐ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతను పాటించాలి : వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద
- ☐ టీఎస్ జేయూ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్బంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

సమాజాన్ని చైతన్య పరచడంలో (టీఎస్ జేయూ) తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ పాత్ర అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కందికొండ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ సత్య శారద, ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ డిటిఓ శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, జాతీయ యువజన అవార్డు గ్రహీత సామాజికవేత్త మండల పరశురాములు, వరంగల్ ఎమ్మార్వో శ్రీకాంత్, ఎన్సిసి కెప్టెన్ సతీష్, ఇంతేజార్గంజ్ సీఐ షుక్రు, మట్టేవాడ సిఐ కర్ణాకర్, ఎస్సైలు సందీప్, వెంకటేశ్వర్లు, రవికిరణ్, కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించడంలో టీఎస్ జేయూ తన ప్రత్యేకతను చాటుతూ ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సమాజాన్ని చైతన్యపరచడంలో టీఎస్ జె యు పాత్ర అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను బాధ్యతగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. బైక్ నడిపే వాళ్ళు మాత్రమే కాకుండా వెనకాల కూర్చున్న వాళ్లు కూడా హెల్మెట్ ధరించడం ఉత్తమమని సూచించారు. గజిబిజి జీవితంలో ఎన్నో రకాల సమస్యలు, మానసిక ఒత్తిడులు, ఆలోచనలు ఉండటం సహజమని, అయినప్పటికీ వాటిని అధికమించుతో తమ ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. మీ నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ వలన మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గ్రహించాలని, అంతేకాకుండా మీ కుటుంబాలు రోడ్డున పడతాయని విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. మీ భద్రత కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిటిఓ శోభన్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు. ట్రాఫిక్ సిఐ సుజాత, ఇంతేజార్ గంజ్ సిఐ షుక్రు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, మీ భద్రతను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు. ర్యాలీలో కార్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, నాయకులు నాగపురి నాగరాజు, నరేష్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, లింగబత్తిని కృష్ణ, అడుప అశోక్, నాగపూరి అవినాష్, కౌడగాని మోహన్, నీరుటి శ్రీహరి, మంతెన సురేష్, రావుల నరేష్ తో పాటు పలువురు సంపత్ కుమార్, శివ, ఎన్సిసి కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మోటివేటర్ బరుపాటి గోపి, స్టూడెంట్స్, ధ్రువ, పద్మావతి కాళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**వేద న్యూస్, మందమర్రి:**



– ఎస్సై రాజశేఖర్

నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి పట్టణ ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, చైనా మాంజా వాడకంపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఈ ప్రాణాంతకరమైన చైనా మాంజా నైలాన్, సింథటిక్ దారాలతో తయారవుతుందని, దీని వినియోగం వల్ల పక్షులు, జంతువులు, సాధారణ ప్రజలు, వాహనాలపై ప్రయాణించే వారు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు తీవ్రంగా గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు వారు ఉపయోగిస్తున్న దారం ఏ రకమైనదో తల్లిదండ్రులు తప్పనిసరిగా గమనించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐ మిలన్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీపీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఎదురుగట్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని సీపీఎం పార్టీ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా గ్రామ సేవలో నిబద్ధతతో పనిచేసిన మల్లయ్య మృతి బాధాకరమని పేర్కొంటూ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా నాయకుడు రామంచ అశోక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల భద్రత, హక్కుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. విధి నిర్వహణలో ఉండి మృతి చెందిన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం గానీ, ప్రభుత్వ పరంగా తక్షణ ఆర్థిక సాయం గానీ అందక పోవడం బాధ్యతా రాహిత్యమని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు సమగ్ర భద్రతా విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మేడిపల్లి సత్యం స్పందించి మల్లయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నాలుగు చట్టాలను రద్దు చేయాలి

- కలసి పోరాడితేనే కేంద్రం వెనక్కి తగ్గుతుంది
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశం

**వేద న్యూస్, టేక్మాల్:**



ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే నాలుగు కేంద్ర చట్టాలను రద్దు చేయాలంటే ప్రజలంతా ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని సీఐటీయూ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం టేక్మాల్‌లో నిర్వహించిన జీపు జాత సభలో ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్స్, బీబీ–జి రాంజీ చట్టం, జాతీయ విత్తన శుద్ధి సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు.. పేద, బడుగు, బలహీన వర్గాలు, వ్యవసాయ కార్మికుల జీవనంపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. 2019 వేతన కోడ్‌ను సవరించి 2020లో తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ అసంఘటిత కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా బీబీ––జి రాంజీ చట్టం తెచ్చారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం కూలీలు ఉపాధి హామీ పనులపై ఆధారపడుతున్నారని, 100 రోజుల పనితో పాటు రోజుకు రూ.370 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు చట్టాల రద్దు కోసం ప్రజలంతా కలసికట్టుగా పోరాడితేనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గుతుందని మల్లేశం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, సీఐటీయూ నాయకులు బసవరాజ్, నరసమ్మ, పెంటయ్య, లక్ష్మణ్, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ జోన్ ఎత్తివేయాలి..

- ప్లాట్ల యజమానులకు ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి
- ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు




**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

సర్వే నంబర్లు 73, 71, 88లో ఉన్న ఇండస్ట్రియల్ జోన్‌ను ఎత్తివేసి, అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన భూ యజమానులకు ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి దోహదపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రంపేట చౌరస్తా నుంచి మొదటి బైపాస్‌ను కలిపే 80 ఫీట్ల రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని, రోడ్డుపై మొలిసిన పిచ్చి మొక్కలు, సర్కార్ తుమ్మలను తొలగించి ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శ్రీనగర్ కాలనీ నుంచి కొత్తచెరువు నీళ్లు వెళ్లే కచ్చా కాలువను పకడ్బందీగా నిర్మించాలి, లేదంటే శాంతినగర్ రోడ్డులోని సర్వే నంబర్ 39 వద్ద ఉన్న నాలాను పునరుద్ధరించాలని సూచించారు. శాంతినగర్, శ్రీనగర్ కాలనీ వాసులకు చంద్రంపేట చౌరస్తా––కలెక్టర్ కార్యాలయం––సిద్దిపేట రహదారి దిశగా రవాణా సౌకర్యం మెరుగయ్యేలా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కాలనీల్లో పిచ్చి చెట్లను తొలగించి శుభ్రత పాటిస్తూ పాములు, క్రిమికీటకాల ముప్పు నివారించాలని కోరారు. ఇండస్ట్రియల్ జోన్‌లోని సుమారు 100 ఎకరాల ప్లాట్లలో నివాస నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం ద్వారా జిల్లా కేంద్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం, గుజ్జె దేవదాస్, బొల్లా బత్తిని ఎల్లయ్య, ఆకిని సత్తయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి

– మంచిర్యాల ఎంవీఐ కాసిం సాహెబ్

**వేద న్యూస్, మందమర్రి:**



ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత నియమ నిబంధనలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాసిం సాహెబ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 1 నుంచి 31 వరకు జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. 18 ఏళ్లు నిండకుండా లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను గోల్డెన్ అవర్లో ఆసుపత్రికి చేర్చేందుకు సహకరించిన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమారిటన్ పథకం ద్వారా రూ.25వేలు నగదు బహుమతి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, పీఆర్ఓ దయాకర్, రవీందర్, జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**వేద న్యూస్, చొప్పదండి:**



చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరిదాసు, గోదాదేవి, సోదమ్మల వేషధారణలో అలరించారు. విద్యార్థినులు ముగ్గుల పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు వాటిని తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగిమంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆనంద రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం

**వేద న్యూస్, శాయంపేట:**



1982–83 విద్యాసంవత్సరంలో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి మిత్రులు, ఆయన కుటుంబానికి రూ.51,050 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కలిసి చదువుకుని, ప్రేమాభిమానాలతో మాలో ఒకడిగా ఉన్న తమ బాల్యమిత్రుడు ఇకలేదన్న విషయం ఎంతో బాధాకరమని తెలిపారు. ఆయనతో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వలపుదాసి రమేష్, బాసని జయప్రకాశ్, గౌరోజు రాజేంద్ర ప్రసాద్, బొల్లోజు రవీంద్ర చారి, పసునూటి ప్రకాష్, వినుకొండ శంకరాచారి, రేణికుంట్ల ఐలయ్య, బాసని సాంబయ్య, దామర కొండ కుమారస్వామి, దుబాసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు కోర్టు జరిమానాలు, శిక్షలు విధించింది. మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో మాదాసి ఐలేష్‌పై విచారణ జరిపిన పరకాల సెకండ్ క్లాస్ ఇంచార్జ్ మెజిస్ట్రేట్ శ్రీవల్లి శైలజ శుక్రవారం రూ.1,500 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే పరిచకపు రమేష్, మంచిపెల్లి భాను ప్రసాద్‌లకు ఒక్కొక్కరికి రూ.2,200 జరిమానా విధించారు. ఈ విషయాన్ని ఎస్ఐ జక్కుల పరమేష్ వెల్లడించారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, వాహనదారులు మోటార్ వాహన చట్టాలు, రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

- మహా జాతర సమీక్షలకు దూరంగా కొండా సురేఖ!
- కానరాని 'కొండా' మార్క్!
- దేవాదాయశాఖ మంత్రి లేకుండా మేడారం కీలక నిర్ణయాలు
- దగ్గరుండి చూసుకుంటున్న మంత్రులు పొంగులేటి, సీతక్క
- వివాదాలు ఇంకా సమసిపోలేదా? పైపైనే అలా కనిపిస్తున్నారా?
- సొంత నియోజకవర్గంలోనూ సురేఖకు చుక్కెదురు!
- ఇటీవలే దుమారం రేపిన 'కొండా' ఎపిసోడ్
- రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ చర్చనీయాంశం



# మంత్రి లేకుండానే..!?

## వివాదం సమసిపోలేదా..?

**వేద న్యూస్, పొలిటికల్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా తీవ్ర చర్చ జరుగుతోంది. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం జాతరకు సంబంధించి శాశ్వత అభివృద్ధి పనులు, ఏర్పాట్లపై జరిగిన అత్యంత కీలక సమీక్ష, సమావేశాలు.. దేవాదాయ శాఖ మంత్రి అయిన కొండా సురేఖ లేకుండానే జరగడం రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క హాజరై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అసలు దేవాదాయశాఖ మంత్రి అయి ఉండి గిరిజన జాతరకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో లేకపోవడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ విషయం ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**– దేవాదాయశాఖ మంత్రి లేకుండానే..**

మేడారం జాతరకు ఈ యేడు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందును పలు కీలక అభివృద్ధి పనుల చేపడుతున్నారు. అందరి ఆమోదంతో ఈసారి శాశ్వత అభివృద్ధి పనులు చేస్తున్నారు. అయితే ఈ జాతరకు సంబంధించి మొదటి నుంచి కొండా సురేఖ దూరంగానే ఉన్నట్లు చర్చ జరుగుతోంది. కొన్నిసార్లు ఏదో అడపాదడపా మినహా మేడారం వెళ్లి పనులు చక్కబెట్టినట్లు కూడా అనిపించలేదు. ఈ నేపథ్యంలోనే జాతర దగ్గరపడుతున్న వేళ భద్రత, మౌలిక వసతులు, భక్తుల నిర్వహణ, నిధుల కేటాయింపులు సమీక్షించే విషయాలపై అత్యంత కీలక సమీక్ష సమావేశాలు జరిగాయి. అయితే ఈ సమీక్ష, సమావేశాలకు దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న కొండా దూరంగా ఉండడమే పెద్ద చర్చకు దారితీసింది.

**– వివాదం సమసిపోలేదా?**

గతంలో మంత్రి కొండా సురేఖ తమ జిల్లాలో తమకు తెలియకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని పొంగులేటిపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అంతేకాదు.. కొండా దంపతులు సైతం తమపై ఆధిపత్యం చేస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేశారు. అయితే ఈ పోరు చాలా అనేక మలుపులు తిరిగి కొన్ని రోజుల తర్వాత బహిరంగంగా ముగిసినప్పటికీ లోలోపల మాత్రం రగులుతూనే ఉన్నట్లు ఇటీవలి పరిణామాలతో బయటపడింది.

**– సొంత నియోజకవర్గంలోనూ..**

ఇక తూర్పు నియోజకవర్గంలోనూ కొండా దంపతులకు చుక్కెదురవుతోంది. తమ ప్రధాన అనుచరులలో కొంత మంది తమను వీడిపోవడంతో పాటు మరికొందరిపై కేసులు నమోదవడం.. అవి కూడా డైరెక్ట్ డీజీపీ ఆఫీస్ నుంచే ఆదేశాలు రావడం కూడా నియోజకవర్గంలో తీవ్ర చర్చకు దారితీసింది. అంతేకాదు, కొండా వర్గానికి దగ్గర వారిగా గుర్తింపు పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను తాజాగా ఏకంగా డీజీపీ కార్యాలయం నుంచే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం.. ఇది సాధారణ పరిపాలనా చర్యగా కొట్టిపారేయలేమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**– కొండా పదవిపై మళ్లీ చర్చ..**

గతంలో నెలకొన్న వివాదాల నేపథ్యంలో కొండా సురేఖ మంత్రి పదవి ఊడుతుందని రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చ జరిగింది. కొండా సురేఖ కూతురు సుస్మిత గతంలో సోషల్ మీడియాలో సీఎం కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద రాజకీయ దుమారమే రేపాయి. ఆ వ్యవహారం అప్పట్లో సద్దుమణిగినట్టే కనిపించినా, తాజా పరిణామాల నేపథ్యంలో ఆ ఎపిసోడ్ మళ్లీ ప్రస్తావనకు వస్తోంది. ఆ వ్యాఖ్యల ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోందా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ అన్ని పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖ మంత్రి పదవిపైనా కొంత సందిగఅబశ్రీశ్రీం కొనసాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. ప్రస్తుతం బహిరంగంగా ఎలాంటి చర్యలు లేకపోయినా, రాజకీయాల్లో నిర్ణయాలు ఎప్పుడూ మారేది ఎవరూ ఊహించలేరు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణుల్లోనూ ఈ అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# ల్యాండ్ స్నాచర్‌లా రేవంత్ సర్కార్

ఎకరాల భూముల విషయంలోనూ ఇదే తత్వం కనబడిందని తెలిపారు. ఈ అంశంపై స్పందించిన కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం వల్ల తాత్కాలికంగా ఆగినా, పది వేల కోట్ల రూపాయల భూ కుంభకోణంపై ఇప్పటివరకు కేంద్రం విచారణ చేపట్టకపోవడం విచారకరమని అన్నారు. ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అవసరమైతే ఢిల్లీలోనూ పోరాటం చేస్తామని, రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. రాబోయే తమ ప్రభుత్వంలో యూనివర్సిటీ విస్తరణకు అవసరమైన నిధులు కేటాయించి అండగా నిలబడతామని స్పష్టం చేశారు. మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మైనార్టీ విద్యార్థులు చదువుతున్న యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమేనా మీ సంరక్షణ అని ప్రశ్నించారు. భవిష్యత్ విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్న యూనివర్సిటీ భూములను ఖాళీగా చూపించి కబ్జా చేయడం విద్యా వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు.

# సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే ఊరుకోం

**వేద న్యూస్, సిద్దిపేట ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తామనే కుట్రలను సహించబోమని, అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు హెచ్చరించారు. సిద్దిపేటలో బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్‌తో పాటు సీనియర్ నాయకుడు హనుమంత్ రావు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాపై కోపం ఉంటే నా మీద చూపించు రేవంత్ రెడ్డి.. కానీ సిద్దిపేట ప్రజలపై కాదు. 30–40 ఏళ్ల సిద్దిపేట ప్రజల కలను కేసీఆర్ నిజం చేసి జిల్లాను ఇచ్చారు. ఇప్పుడు జిల్లాలు ఎక్కువయ్యాయని సాకు చెప్పి సిద్దిపేట జిల్లాను రద్దు చేసి మళ్లీ సంగారెడ్డిలో కలపాలని కుట్ర చేస్తున్నారు' అంటూ మండిపడ్డారు. ఒకప్పుడు సిద్దిపేటలో మంచినీటి కష్టాలు ఎలా ఉండేవో ప్రజలకు బాగా తెలుసునని హరీష్ రావు గుర్తు చేశారు. 'నీళ్ల కోసం సైకిళ్ల మీద తిరిగిన రోజులు పోయి, నేడు ఇంటింటికి నల్లా నీళ్లు వస్తున్నాయి. ఒకప్పుడు పందులు, మురికి కాలువలు గుర్తొచ్చే సిద్దిపేట.. ఇప్పుడు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్స్, వీధి దీపాలు, చెత్త సేకరణతో రాష్ట్రానికే మోడల్‌గా నిలిచింది' అని వివరించారు. సిద్దిపేటను చదువుల తల్లిగా తీర్చిదిద్దామని చెప్పారు. మెడికల్ కాలేజ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, నర్సింగ్, మహిళా డిగ్రీ కాలేజీలతో పాటు వైద్య రంగంలోనూ జిల్లా అగ్రగామిగా నిలిచిందన్నారు. కోమటి చెరువు పర్యాటక కేంద్రంగా మారి ఇతర జిల్లాల ప్రజలను ఆకర్షిస్తోందని, దేవాలయాల జిల్లాగా సిద్దిపేటకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. 'జిల్లా రద్దయితే కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, జిల్లా ఆసుపత్రి, ఎస్పీ, ఇరిగేషన్ కార్యాలయాలు అన్నీ పోతాయి. సిద్దిపేట అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుంది. రేవంత్ రెడ్డి



ఎన్ని కుట్రలు చేసినా సిద్దిపేట అస్తిత్వాన్ని కాపాడుకుంటాం' అని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వ హామీలపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. రూ.4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ.2500, కల్యాణలక్ష్మి, తులం బంగారం, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ వంటి హామీలు ఏవీ అమలు కాలేదన్నారు. రైతుబంధు పడడం లేదని, ఎరువుల కోసం క్యూ లైన్లు కనిపిస్తున్నాయని, పంటలు కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. "సిద్దిపేట అంటే నా కుటుంబం. దసరా అయినా, రంజాన్ అయినా మీ మధ్యలోనే ఉంటా. నా శక్తినంతా సిద్దిపేట అభివృద్ధికే ధారపోశాను. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మనవాళ్లే గెలవాలి. కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యేదాకా, తెలంగాణ మళ్లీ బాగుపడేదాకా పోరాటం ఆగదు" అని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ, సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని చూసే బీఆర్ఎస్ గులాబీ గూటికి వచ్చామని తెలిపారు. ప్రజల అభివృద్ధి, ఆత్మగౌరవమే తమ రాజకీయ లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

# గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



**వేద న్యూస్, టేక్మాల్:**

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కలెక్టర్ సూచనలతో జిల్లావ్యాప్తంగా జనవరి 8 నుంచి 13 వరకు అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని డీపీఓ, ఎంపీడీఓలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించడం, దోమల నివారణ, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి, మురుగు కాలువలు మరియు గ్రామ వాడలను శుభ్రం చేశారు. గ్రామ పాలకవర్గం, సిబ్బంది పాల్గొని పారిశుధ్య పనులు చేపట్టారు.

# పంచాయతీ కాదు.. నీళ్లు కావాలి!

ర్కొంటున్న జల వివాదాలపై ఆయన విస్తృతంగా మాట్లాడారు. న్యాయస్థానాల ముందు పంచాయతీలు పెట్టుకునే కన్నా సమస్యలపై కూర్చొని చర్చల ద్వారా శాశ్వత పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. నీటి వివాదాల విషయంలో తెలంగాణ శాశ్వత పరిష్కారమే కోరుకుంటోందని, అభివృద్ధి సాధించాలంటే పక్క రాష్ట్రాలతో సయోధ్య, సహకారం తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, ఎస్ఎల్బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాల వల్ల పర్యావరణ అనుమతులు, కేంద్ర జల కమిషన్ అనుమతుల్లో సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్రంపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పోర్టు కనెక్టివిటీ లేని తెలంగాణకు మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం కోసం పన్నెండు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, రైల్వే కనెక్టివిటీకి అనుమతులు కోరామని, ఈ అభివృద్ధికి పక్క రాష్ట్రం సహకారం అవసరమని చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి తెలంగాణ సహకారం అవసరమని, పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలతో సహకార ధోరణిలో ముందుకు వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజిస్తూ అభివృద్ధి లక్ష్యాలు నిర్దేశించామని, తెలంగాణ రైజింగ్ 2047 దృష్టి పత్రాన్ని విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీ పడే స్థాయికి తెలంగాణను తీసుకెళ్లాలన్న సంకల్పంతో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు ఆకర్షించేందుకు పారదర్శక విధానాలు రూపొందించామని, పారిశ్రామిక, విద్యుత్, పర్యాటక, దేవాదాయ, వైద్య రంగాల్లో కొత్త విధానాలు తీసుకొచ్చామని తెలిపారు. ఐటీ, ఫార్మా, గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలు, డేటా కేంద్రాల రంగాల్లో తెలంగాణ ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేటు రంగంలో పెట్టుబడులు కీలకమని పేర్కొన్నారు. 1995 నుంచి 2025 వరకు ముప్పై ఏళ్ల నిరంతర శ్రమ ఫలితంగానే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడగలుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో దక్షిణ భారతదేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీకి సంబంధించిన సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని సుజెన్ మెడికేర్ యూనిట్‌ను ప్రశంసించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనమండలిలో చీఫ్ విప్ డా. పి. మహేందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో సైబర్ నేర ఎఫ్ఐఆర్

సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన అనంతరం హైదరాబాద్ సిటీ పోలీసుల వర్చువల్ అధికారులు బాధితుడిని సంప్రదించి, కృత్రిమ మేధస్సు ఆధారంగా న్యాయపరంగా సరైన ఫిర్యాదు ముసాయిదాను సిద్ధం చేస్తారు. ఆ ముసాయిదాను సంతకం చేసి పోస్టు లేదా కొరియర్ ద్వారా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, బషీర్‌బాగ్‌కు పంపించాలి. ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి వివరాలను బాధితుడికి సందేశం ద్వారా తెలియజేస్తారు. సాంకేతికతను పోలీసింగ్‌లో వినియోగిస్తూ ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కీలక ముందడుగుగా నిలుస్తోందని హైదరాబాద్ పోలీసులు పేర్కొన్నారు.

# లోయలోకి దూసుకెళ్లిన బస్సు

పలువురు తీవ్రంగా గాయపడగా, సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. లోయలో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి సమీప ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, బస్సు అదుపు తప్పడానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. అతివేగం, రోడ్డు పరిస్థితులు లేదా సాంకేతిక లోపం కారణమా అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది.

వేద న్యూస్

శనివారం జనవరి 10, 2026

# గ్రామ సభ తొలి సమావేశం

**- గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై చర్చ**

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు శుక్రవారం గ్రామస్థాయి అధికారులతో తొలి గ్రామ సభ సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అమలయ్యేలా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యం, రెవెన్యూ, శాంతిభద్రతలు, విద్యుత్ సరఫరా, వ్యవసాయం, విద్య, అంగన్వాడి సేవల విషయంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఎలవేని రమేష్, గ్రామ సెక్రటరీ తిరుపతి, పాఠశాల హెచ్ఎంలు తిరుపతి, సందీప్ రెడ్డి, జీపీఓ శ్రీనివాస్, వార్డు సభ్యులు, వివిధ శాఖల గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

**- సెంట్రలైజేషన్ విధానం విరమించుకోవాలి**
**- రూ.10వేల జీతం వెంటనే అమలు పరచాలి**
**- మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్**




**వేద న్యూస్, బోయినపల్లి:**

సెంట్రలైజేషన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, తమ సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించి, ఎంఈఓకు వినతిపత్రం సమర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో ప్రభుత్వం కోడిగుడ్డుకు చెల్లిస్తున్న రూ.6 మార్కెట్లో సరిపోవడం లేదని, ప్రస్తుతం గుడ్డు ధర రూ.8 నుంచి రూ.9 వరకు ఉండటంతో కార్మికులకు నష్టం వాటిల్లుతోందన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్ ధర రూ.1,000 ఉండటంతో ఆ భారం కూడా కార్మికులపై పడుతోందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000 జీతం వెంటనే అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే నెల 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఉద్యోగ భద్రత, డ్రెస్ కోడ్ అమలు, 60 ఏళ్లు నిండిన కార్మికులకు రూ.5,000 పెన్షన్, పీఎఫ్, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కేవలం రూ.600 మాత్రమే చెల్లిస్తోందని విమర్శించారు. కార్మికుల కుటుంబాలు ఎలా జీవించాలనే విషయానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పనికి సమాన వేతనం చెల్లించాలని, అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో నడిబొట్టు లక్ష్మ, నాంపల్లి లక్ష్మ, లత, కొమరయ్య, నరసయ్య, లక్ష్మ, నిర్మల, రజిత, అంజవ్వ, మల్లేశం, మహేశ్వరి, పోషవ్వ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

**- ఎవరూ ఆందోళన చెందొద్దు**
**- మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్**



**వేద న్యూస్, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతూ.. మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం సుమారు 60 టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకే ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగుతుందని, రైతులు నానో యూరియా వినియోగంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్‌తో పాటు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ పాల్గొన్నారు

# అంగన్‌వాడీ టీచర్ పదోన్నతుల ప్రక్రియ పారదర్శకం

**- అవస్తవాలను ఖండిస్తున్నాం - జిల్లా సంక్షమ అధికారి మల్లేశ్వరి**




**వేద న్యూస్, భూపాలపల్లి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అంగన్‌వాడీ ఆయా నుండి టీచర్ పదోన్నతుల ప్రక్రియలో అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలు కేవలం నిరాధారమైనవని, వాస్తవ విరుద్ధమైనవని , వాటిని ఖండిస్తున్నామని భూపాలపల్లి జిల్లా సంక్షమ అధికారి మల్లేశ్వరి స్పష్టం చేశారు. పదోన్నతులు అంగన్‌వాడీ ఆయా పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జీవోలు, జిల్లా సెలెక్షన్ కమిటీ నిబంధనలకు లోబడే నిర్వహించబడిందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ద్వారా అభ్యర్థుల అర్హత, సర్టిఫికేట్లు , జాబితాలను క్షణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఎంపిక ప్రక్రియ పూర్తి చేయబడిందని, ఇందులో ఎలాంటి అవకతవకలకు తావులేదని తెలిపారు. డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని అన్నారు. అభ్యర్థుల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా పరిగణించి, ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని జిల్లా మహిళా శిశు సంక్షమ అధికారి మల్లీశ్వరి తెలిపారు.

# చైనా మాంజాతో బాలుడికి తీవ్ర గాయాలు

**- మెట్‌పల్లి పట్టణంలో దారుణం**



**వేద న్యూస్, మెట్‌పల్లి**

చైనా మాంజా మరోసారి ప్రమాదానికి కారణమైంది. మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బావాడకు చెందిన శ్రీహస్ (4) అనే బాలుడు ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో, గాలిలో ఎగిరివచ్చిన నిషేధిత చైనా మాంజా అతని మెడకు చుట్టుకొని తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన బాలుడిని వెంటనే చికిత్స కోసం నిజామాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నిషేధిత చైనా మాంజా వల్ల చిన్నారులు, వాహనదారులు, పక్షులు ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# పుర పీఠాలే లక్ష్యం!

**- అప్పుడే జోరందుకున్న రాజకీయాలు**
**- బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ వ్యూహాలు**
**- సొంత పార్టీ జెండా ఎగురవేసేలా ముందుకు**
**- సంగారెడ్డి జిల్లాలో రంజుగా రాజకీయం**

**వేద న్యూస్, సంగారెడ్డి**

మున్సిపల్ ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. పార్టీ గుర్తులతో జరిగే ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా నేతలు తమ పార్టీ జెండాను పుర పీఠాలపై ఎగురవేయాలనే లక్ష్యంతో వ్యూహాలు రచిస్తున్నాయి. ప్రధానంగా రాజధాని శివారులోని పటాన్‌చెరు నియోజకవర్గంలో ఐదు బల్దియాలు ఉండటంతో.. ఇక్కడ అన్ని పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి.

**పాగా వేసేందుకు 'హస్తం' నేతల కసరత్తు**

ఉమ్మడి జిల్లాలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సంగారెడ్డి, మెదక్, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, హుస్నాబాద్‌లలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందారు. సిద్దిపేట, దుబ్బాక, నర్సాపూర్‌లలో బీఆర్ఎస్ మద్దతుదారులు ఆధిక్యం ప్రదర్శించారు. గజ్వేల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారులు పోటాపోటీగా గెలుపొందారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగే 19 పురపాలికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రచిస్తోంది. ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జులకు ముఖ్యమంత్రి ఎన్నికల బాధ్యతలను అప్పగించారు. వార్డుస్థానాలకు అభ్యర్థులను సర్వేల ప్రాతిపదికగా ఎంపిక చేసేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

**పట్టు నిలుపుకొనేందుకు బీఆర్ఎస్ వ్యూహం**

ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని పురపాలికల్లో గెలుపొందేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పార్టీనేతల సేవలను వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జిలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేస్తున్నారు. ఒక్కో వార్డుకు ఇద్దరు ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు అవసరమైన ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇప్పటికే ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీనేతలు వెల్లడిస్తున్నారు.

**ఉనికిని చాటుకునేందుకు బీజేపీ యత్నం**

పురపోరులో ఉనికి చాటుకోవాలని భాజపా ప్రయత్నిస్తోంది. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ఇప్పటికే బల్దియాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి.. ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ పట్టణాల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# ఓడియన్ మాల్ ప్రారంభం

**- ఏఐ ఇంటిగ్రేటెడ్ తొలి మల్టీప్లెక్స్**
**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం, మంత్రులు**



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నిర్మించిన ఓడియన్ మాల్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతతో ఏఐ ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ మల్టీప్లెక్స్‌గా ఈ మాల్‌ను తీర్చిదిద్దారు. ఈ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వినోద రంగానికి ఇది కొత్త ఉత్సాహాన్ని తీసుకు వస్తుందని వారు పేర్కొన్నారు. ఏఐ ఆధారిత సాంకేతిక వ్యవస్థలతో ప్రేక్షకులకు మెరుగైన అనుభూతి అందించేలా మల్టీప్లెక్స్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సినిమా వీక్షణతో పాటు షాపింగ్, వినోద సదుపాయాలు ఒకే చోట అందుబాటులోకి రావడంతో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం పెరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు.

# కేరళ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**వేద న్యూస్, జమ్మికుంట:**




జమ్మికుంట పట్టణంలోని కేరళ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చిన్నారులు హరిదాసుల వేషాలు గంగిరెద్దులు, భోగిమంటలు సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకర్షింప చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కే ఎస్ బెన్ని మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను నేటి ఆధునిక సమాజంలో సాంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం.. పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ కే ఎస్ బెన్ని గ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పండుగకు ఊరెళ్తే జాగ్రత్త

**- పోలీసులకు సమాచారం అందించాలి**
**- దేవాపూర్ ఎస్ఐ గంగారం**

**వేద న్యూస్, దేవాపూర్ :**



సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది ప్రజలు సొంత ఊర్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే నేపథ్యంలో ఇళ్లు ఖాళీగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఈ సమయంలో దొంగతనాలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని దేవాపూర్ ఎస్ఐ గంగారం తెలిపారు. ఊరికి వెళ్లే ముందు ప్రయాణ వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేస్తే పెట్రోలింగ్ సమయంలో ఇళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయవచ్చని సూచించారు. నగదు, బంగారు ఆభరణాలు, ముఖ్యమైన పత్రాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని చెప్పారు. బలమైన తాళాలు, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో లైట్లు ఆన్‌లో ఉంచాలని సూచించారు. అలాగే ఇరుగుపొరుగు వారితో పరస్పరం గమనించుకునేలా సహకరించాలని, ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేయవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గంగారం కోరారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని వోక్స్ పాప్ స్కూల్లో శుక్రవారం అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లల ఆనంద ఉ త్సాహాలు మిన్నంటాయి. బోగమంటల భోగభాగ్యాలతో... సంక్రాంతి ముగ్గులతో పాఠశాల ప్రాంగణం అంతా రంగవల్లులతో రంగరించిన పాఠశాల విద్యార్థులు.. వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సామల ప్రతాప్రె డ్డి, ప్రిన్సిపల్ రమణారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సామల వెంకట్ రెడ్డి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



వేద న్యూస్

శనివారం జనవరి 10, 2026

# నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కేసీఆర్ కల

- రైతుల కోసం గత ప్రభుత్వానివి చారిత్రక నిర్ణయాలు
- కాంగ్రెస్ పాలనలో రైతాంగానికి తీవ్ర నష్టం
- మాజీ మంత్రి హరీశ్ రావు

**వేద న్యూస్, సిద్దిపేట:**

సిద్దిపేట నియోజకవర్గం పూర్తిస్థాయిలో నూనె ఉత్పత్తి ప్రారంభించడం ఆనందకరమని, కేసీఆర్ కలలు నేడు నిజమయ్యాయని మాజీ మంత్రి టి. హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రైతుబంధు, సాగునీరు, విద్యుత్ వంటి రంగాల్లో చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అయితే రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. రైతులకు సరిపడా కరెంట్ రావడం లేదని, యూరియా కోసం యాప్‌ల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. బోనస్, రైతుబంధు, పంటల బీమా అమలు కావడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సిద్దిపేట జిల్లాలో వరి సాగు గణనీయంగా పెరిగిందని పేర్కొన్న హరీష్‌రావు, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్క గజం కాలువ కూడా తవ్వలేదని విమర్శించారు. అలాగే



రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సిద్దిపేటలోనే 22 వేల మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగలేదని తెలిపారు. ఆయిల్‌పామ్ ప్రాజెక్టు వివరాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం జిల్లాలో 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, నర్మెట ఫ్యాక్టరీలో రోజుకు వేల గెలలను క్రషింగ్ చేస్తూ క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. త్వరలో రిఫైనరీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# సింగరేణిలో స్పెషల్ డాక్టర్స్ నియామకానికి ఇంటర్వ్యూలు

**వేద న్యూస్, మందమర్రి:**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలోని వివిధ ఏరియా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి సంబంధించిన ఇంటర్వ్యూలు శుక్రవారం రెండో రోజూ కొనసాగాయి. డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు సారథ్యంలో, ప్రభుత్వ వైద్య నిపుణులతో కూడిన ఇంటర్వ్యూ ప్యానల్ ఈ ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించింది. రెండో రోజున 7 అనస్థీటిస్ట్ పోస్టులు, 1 పాథలజీ, 1 సైకియాట్రిస్ట్ పోస్టుతో పాటు 3 హెల్త్ ఆఫీసర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, మొత్తం 61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు రోజుల వ్యవధిలో 32 స్పెషలిస్ట్ డాక్టర్ల ఎంపిక కోసం మొత్తం 135 మంది యువ వైద్య నిపుణులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. నియామక ప్రక్రియ పూర్తయ్యాక త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా ఆసుపత్రుల్లో ఎంపికైన వైద్య నిపుణులను కేటాయించనున్నట్లు వైద్యశాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున జనరల్ మేనేజర్ (పర్సనల్ -- ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ & రిక్రూట్‌మెంట్ సెల్) మురళీధర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**వేద న్యూస్, ఇల్లెందు :**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 3.17 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లెందు మున్సిపాలిటీకి మహర్దశ పడుతుందని, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని" పేర్కొన్నారు. ప్రధానంగా పట్టణంలోని 1, 4, 7, 8, 9, 18, 22, 24 వార్డులలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇల్లెందును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ



పోరిక బలరాం నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్థానిక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో స్నేహభావం.. శారీరక దారుఢ్యం



- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సర్దాపూర్ 17వ బెటాలియన్లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

క్రీడలు ఉద్యోగుల్లో స్నేహభావం పెంచడమే కాక శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరుస్తాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్లో నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వార్షిక క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయని, టీమ్‌వర్క్, క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు. ఫిట్‌నెస్ కోసం నిత్యం యోగా, వ్యాయామం లేదా నడక చేయాలని సూచించారు. వరదలు, ఎన్నికలు, జాతరల సమయంలో బెటాలియన్, ఎస్‌డీఆర్‌ఎఫ్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. మూడు రోజులుగా 100, 200, 400, 800 మీటర్లు, 5 కిలోమీటర్ల పరుగు పందెం, క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారం, చెస్, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. ముగింపు రోజున 100 మీటర్ల పరుగు, టగ్ ఆఫ్ వార్ పోటీలను కలెక్టర్ సురేష్ తో కలిసి ప్రారంభించారు. 100 మీటర్ల పరుగు పందెంలో తిరుపతి ప్రథమ, శ్రీహరి ద్వితీయ, సురేష్ తృతీయ స్థానాలు సాధించారు. టగ్ ఆఫ్ వార్‌లో ఎస్‌డీఆర్‌ఎఫ్ జట్టు విజయం సాధించింది. విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, ఆర్‌ఐలు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాంరావు, రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా వినియోగంపై కఠిన చర్యలు

**వేద న్యూస్, కాసిపేట:**

- కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరిక

చైనా మాంజా వినియోగం చట్టరీత్యా పూర్తిగా నిషేధించబడిందని కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు స్పష్టం చేశారు. చైనా మంజాను అమ్మడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం వల్ల మనుషులు, పక్షులు, వాహనదారులకు ప్రాణాపాయం ఏర్పడుతుందని హెచ్చరించారు. చైనా మంజాను వినియోగించినా లేదా వినియోగానికి సహకరించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సంక్రాంతి సెలవుల సందర్భంగా గ్రామం విడిచి వెళ్లే వారు తమ ఇళ్లకు తాళాలు వేసి, విలువైన వస్తువులను సురక్షితంగా భద్రపరుచుకోవాలని సూచించారు. ప్రయాణానికి ముందు పోలీసులకు సమాచారం అందిస్తే, ఆయా ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# అనాథ పిల్లలకు దుప్పట్ల పంపిణీ

**వేద న్యూస్, మంచిర్యాల:**



శ్రీనివాసుని సేవతోపాటు కమిటీ సభ్యుల ఆకాంక్ష మేరకు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నామని.. అందులో భాగంగానే ఏకలవ్య ఆశ్రమంలోని పిల్లలకు దుప్పట్లు అందజేశామని గోవిందాపతి శ్రీవారి సేవ సమితి అధ్యక్షుడు దొమ్మటి విజయ్ కుమార్ తెలిపారు. సేవ సమితి ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమంలోని పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన జనరల్ సెక్రటరీ పోలు సంపత్, ముఖ్య సలహాదారుడు సత్య ప్రసాద్, ట్రెజరర్ గోలి కుమార్, ముఖ్య కమిటీ సభ్యుడు బూరుగు మోహన్, రిటైర్డ్ జీఎంపీఏ ప్రసాద్, గంప చంద్రుడు, శ్రీనివాస హార్డ్వేర్ యజమాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

**వేద న్యూస్, శాయంపేట:**





శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన, ఉపన్యాస పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కందకట్ల కోటేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశ యువత పాత్ర ప్రాధాన్యాన్ని చాటుతూ, వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ పోటీలను వివేకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుభాషిణి, ప్రసాదరావు, హిమబిందు, శైలేంద్ర, సునిల్ కుమార్, వేణు, కల్పన, రవీంద్రనాయక్, తిరుపతి, సౌజన్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు గిద్దెమారి సురేష్, నర్సిరెడ్డి, విద్యార్థులు హాజరయ్యారు.

# అక్రమ మట్టి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**వేద న్యూస్, చందుర్తి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పరిధిలోని జోగాపూర్ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చందుర్తి ఎస్సై జే. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధుల్లో భాగంగా గ్రామంలో పర్యవేక్షణ చేపట్టిన సమయంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఏపీ 29 యు 9839 నంబర్ గల టిప్పర్‌ను గుర్తించారు. డ్రైవర్ వద్ద అవసరమైన పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కేసును తదుపరి విచారణ కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు వెల్లడించారు.

# భీమన్న ఆలయంలో హుండీ లెక్కింపు

- 15 రోజుల ఆదాయం రూ.1,08,10,394

**వేద న్యూస్, వేములవాడ:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 15 రోజుల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయ లెక్కింపును ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ.1,08,10,394 నగదుగా వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మిశ్రమ బంగారం 32 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 100 గ్రాములు లభించినట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ అధికారి రాజమౌళి, ఆలయ ఇన్‌చార్జ్ ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అలాగే రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# కొండగట్టు బాధితులకు రూ.83 లక్షలు

- సీఎం సహాయ నిధితో 31 కుటుంబాలకు ఆర్థిక భరోసా
- ప్రభుత్వం తక్షణమే స్పందించింది.. మంత్రి అడ్లూరి

**వేద న్యూస్, ముత్యంపేట :**



మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన 31 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.83 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించిందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి నుంచి రూ.83.12 లక్షలు, విద్యుత్ శాఖ నుంచి రూ.29 లక్షలు, డీఆర్‌డీఓ ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. బాధితులు తిరిగి వ్యాపారాలు ప్రారంభించేలా ప్రభుత్వం సంపూర్ణంగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాలను టెంపుల్ సిటీ కారిడార్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఆర్‌డీవో రఘువరన్, ఎమ్మార్వో, ఎంపిడివో తదితర అధికారులు పాల్గొన్నారు.

# టీచర్ల టెట్ రద్దు చేయాలి

**- పాత పెన్షన్ పునరుద్ధరించాలి**
**- జాక్టో పిలుపుతో దేశవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**




టీచర్ల టెట్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జాక్టో పిలుపు మేరకు గురువారం దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. జాక్టో నాయకులు మాట్లాడుతూ..సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, అశాస్త్రీయ జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పాఠశాలల విలీనం, మూసివేతను నిలిపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో దాసరి రవీందర్, పాతూరి మహేందర్ రెడ్డి, పాకాల శంకర్ గౌడ్, కోల సరిత, కుమ్మరి మల్లేశం, హాజ్ నాయక్, సంధ్యారాణి, ఆకుల శ్రీహరి, తడిగొప్పుల సాంబయ్య, జింగిటి సమ్మయ్య, మిట్టపల్లి లక్ష్మనారాయణ, వేల్పుల మంజులత, సువర్ణ ప్రసన్న, శ్రీలత గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ కాసిపేటలో మౌలిక వసతుల పరిశీలన

**- మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్**

**వేద న్యూస్, కాసిపేట:**



కాసిపేట మండలంలోని కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజన నాణ్యత, బోధనా విధానాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, వంటకు తాజా కూరగాయలు--నాణ్యమైన సరుకులు వినియోగించాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థులను ప్రశ్నించి బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. పదో తరగతిలో 100% ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ధర్మారావుపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని సందర్శించి యూరియా స్టాక్‌ను పరిశీలించి, రైతులకు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, సొసైటీ సెక్రటరీ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ రాణి కవిత ఖబడ్దార్..

**- టీఆర్‌పి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత**

**వేద న్యూస్, మెట్‌పల్లి:**



జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని తన నివాసంలో టీఆర్‌పీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్నపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కల్వకుంట్ల కవిత బ్యాచ్‌పై తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను మద్యం బానిసలుగా మార్చిన పాలనకు ప్రతీకగా ప్రజలే "లిక్కర్ రాణి" అనే బిరుదు ఇచ్చారని విమర్శించారు. బీసీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని, రానున్నది బీసీల రాజ్యమేనని హెచ్చరించారు. భవిష్యత్తులో మాట్లాడేటప్పుడు కవిత, ఆమె కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని రజిత స్పష్టం చేశారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్**

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**



ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పలు కిరాణా షాపులు, దుకాణాల్లో నిషేధిత చైనా మంజాపై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, వాహనదారులకు ప్రాణాపాయం ఉందని, గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా చైనా మంజాను అమ్మినా, రవాణా చేసినా లేదా నిల్వ ఉంచినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్ఐ అనిల్ కోరారు.

# జౌళి శాఖ ఏఈ రాఘవరావుకు నేత కార్మికుల సన్మానం

**వేద న్యూస్, కరీంనగర్:**

కరీంనగర్ జౌళి శాఖలో నూతనంగా ఏఈగా బాధ్యతలు చేపట్టిన రాఘవరావుకు గర్శకుర్తి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నేతలు, నేత కార్మికులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుండ రాజేశం, దూస సురేందర్, నేత కార్మికులు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈ రాఘవరావు మాట్లాడుతూ, నేత కార్మికుల సంక్షమానికి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే త్రిపుట్టు పథకం ప్రారంభమవుతుందని, అలాగే ఇందిరమ్మ చీరల ఆర్డర్లకు కొత్త దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించి, ఉన్నవారు, లేనివారు అనే భేదం లేకుండా అందరినీ సమానంగా చూస్తానని స్పష్టం చేశారు. నేత కార్మికులు తమ సమస్యలపై సానుకూల స్పందనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఏఈ రాఘవరావును అభినందించారు.

# గ్రామాల్లో సుపరిపాలన అందించాలి

**- నూతన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభలో మంత్రి పొంగులేటి**



**వేద న్యూస్, ఇల్లెందు :**

అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సుపరిపాలన అందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఇంటింటికీ సంక్షమం.. సర్పంచులదే బాధ్యత**

కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన సుపరిపాలన, అమలు చేస్తున్న సంక్షమ పథకాలను చూసి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం విజయాన్ని అందించారని స్పష్టం చేశారు. "సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి. ఇందులో సర్పంచులు కీలక పాత్ర పోషించి, పథకాలను ఇంటింటికీ చేర్చాలి" అని సూచించారు.

**త్వరలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు**

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అధైర్యపడొద్దని, మరో మూడు విడతల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన.. డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత**

ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సాగు, తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. "సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తాం. దీని కోసం వచ్చే బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయిస్తాం" అని ప్రకటించారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు



**వేద న్యూస్, వరంగల్:**

సంస్కృతి సంప్రదాయాలతో పాటు మన పండుగలను విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన కల్పించేందుకు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మార్త యుగేంధర్ తెలిపారు. వరంగల్ నగరం గిర్నాజిపేటలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ లో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించారు. పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ పాల్గొని భోగి మంటలు వేసి ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో హరిదాసు వేషధారణ వేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నార. ఈ సందర్భంగా పాఠశాల బాధ్యులు మార్త లావణ్య యుగేంధర్ లు మాట్లాడుతూ.

సంప్రదాయాలతో పాటు మన పండుగలను విద్యార్థులకు చిన్ననాటి నుండే దేశ సంస్కృతి సాంప్రదాయాలు అవగాహన కల్పించేందుకు సంక్రాంతి పండుగ వేడుకలు భోగి మంటలు వేసి ముగ్గులు హరిదాసు దాసు వేష ధారణాలు లు వేసి వేడుకలు నిర్వహించి నట్లు వారు తెలిపారు.

# బీఐఎస్ 79వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, హైదరాబాద్:**




ప్రభుత్వ సిటీ కాలేజీ, హైదరాబాద్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 79వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలేజీ స్టాండర్డ్స్ క్లబ్ ఆధ్వర్యంలో దైనందిన జీవితంలో ప్రమాణాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ డా. రాకేష్ టి. మాట్లాడుతూ.. వినియోగ వస్తువుల భద్రత, నాణ్యత, విశ్వసనీయతను నిర్ధారించడంలో బీఐఎస్ ప్రమాణాల కీలక పాత్రను వివరించారు. స్టాండర్డ్స్ క్లబ్ మెంటర్ డా. వై. వాసుదేవ రెడ్డి బీఐఎస్ కేర్ యాప్ వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. స్టాండర్డ్స్ ప్రమోషన్ అధికారి అభి సాయి నిర్వహించిన డిబేట్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా. విప్లవ్ దత్ శుక్లా, డా. పి. శాంతి, భౌతిక శాస్త్ర విభాగ ఇన్‌చార్జ్ డా. నైన వినోదిని, అధ్యాపకులు నుజాత్ నసీమ్, ప్రొ. చిన్ని కృష్ణ, ప్రొ. లక్ష్మ శ్రీనివాస రావు, బి. విజయ నిర్మలతో పాటు స్టాండర్డ్స్ క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.


# శ్రీ హనుమాన్ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోన వీణవంక రోడ్డు హెచ్ పి పెట్రోల్ పంపు పక్కన ఆబాది జమ్మికుంట లో ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ రియల్ ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆదివారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి రూ.5000 రెండవ బహుమతి రూ. 3000 మూడవ బహుమతి రూ. 2000 రూపాయలు., ఈ పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా సోదరీమణులకు అందమైన బహుమతి న్యాయ నిర్ణేతల చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని, శనివారం రాత్రి 9 గంటల వరకు 8897462636 రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతం మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీ హనుమాన్ రియల్ ఎస్టేట్స్ సంస్థ వారు తెలిపారు.

# హైటెక్ సిటీలో కుంగిన రోడ్డు..

**హైదరాబాద్ వేద న్యూస్ :**



హైటెక్ సిటీలోని సైబర్ గేట్ వే ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిలో రోడ్డు ఒక్కసారిగా కుంగిపోయింది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఉన్నట్టుండి భారీ గుతం ఏర్పడడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యాయి. అయితే.. వెంటనే అప్రమత్తమైన మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు కుంగిన చోట భారీకేడ్లు ఏర్పాటు చేశారు. వాహనదారులను అలర్ట్ చేస్తూ పక్కనుంచి వెళ్లాలని చెబుతున్నారు. సైబర్ గేట్‌వే రోడ్డుపై కుంగుబాటు కారణంగా భారీ గుంత ఏర్పడడంతో వాహనదారులు కంగుతిన్నారు. వందలాదిమంది రాకపోకలు సాగించే రోడ్డు కావడంతో అప్రమత్తమైన మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు కుంగిన ప్రాంతానికి అడ్డుగా భారీకేడ్లు పెట్టి ప్రమాదాలు జరగకుండా చూశారు. వాహనదారులకు పక్క నుంచి వెళ్లాలని సూచిస్తూ ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. అదృష్టవశాత్తూ రోడ్డు కొద్దిగా కిందకు కుంగిన వెంటనే అప్రమత్తవడంతో ఎలాంటి ప్రమాదాలు జరుగలేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రోడ్డు కుంగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కాల్ ఫార్వార్డ్ స్కామ్‌తో జాగ్రత్త!

**- 21 మొబైల్ నంబర్ డయల్ చేస్తే అంతే సంగతులు**
**- మీ ఫోన్ కు వచ్చే సమాచారం అంతా కేటుగాళ్ల చేతుల్లోకి**
**- అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసుల హెచ్చరిక**

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

కాల్ ఫార్వార్డింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీస్ హెచ్చరించింది. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి పార్సెల్, డెలివరీ, ఆఫర్, బ్యాంక్ అప్‌డేట్ వంటి కారణాలు చెప్పి బాధితులను మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ స్కామ్‌లో భాగంగా మీ కాల్ ఫార్వార్డింగ్‌ను మీకు తెలియకుండానే ఆన్ చేసేలా 21 నంబర్‌ను డయల్ చేయమని చెప్పి మోసానికి పాల్పడుతున్నారు. ఒకసారి కాల్ ఫార్వార్డింగ్ యాక్టివ్ అయితే, మీకు వచ్చే కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ సమాచారం మోసగాళ్లకు చేరే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. డెలివరీ పర్సన్, కాల్ సెంటర్ అంటూ నమ్మించి సూచించిన నంబర్లు డయల్ చేయవద్దని, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. మీకు తెలియకుండానే కాల్ ఫార్వార్డింగ్ ఆన్ అయ్యిందని అనిపిస్తే వెంటనే సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఆఫ్ చేయాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఎవరికైనా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, ఫోన్ సెట్టింగ్స్‌కు సంబంధించిన సమాచారం ఇవ్వకూడదని, ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలంగాణ పోలీసులు ప్రజలకు సూచించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073